


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
సెప్టెంబరు 18, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




2లో

## ప్రపంచంతో పోటీపడేలా ప్రజాపాలన

భూమిలేని నిరుపేదలకు ఏటా రూ.12వేలు: భట్టి విక్రమార్క

రేవంత్ పాలనలో రాష్ట్రాభివృద్ధి: తుమ్మల

త్యాగాల ఫలితమే తెలంగాణ కు విముక్తి: స్పీకర్ ప్రసాద్ కుమార్



2లో

మైనర్‌గా ఉన్నప్పటి నుంచే..

## కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపులు

దీనిపై విచారణ జరుపుతున్నాం.. కొన్ని ఆధారాలు దొరికాయి

90 రోజుల్లో నివేదిక: టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్

# హైకోర్టు తీర్పుతో రేవంత్‌రెడ్డికి భయం

అందుకే పిచ్చికూతలు కూస్తున్నడు..

ఫిరాయింపులపై మాట మార్చిందెవరు?

కండువా కప్పినోడిది తప్పా? మాకేం సంబంధం లేదన్నోడిది తప్పా?

ఆ ఎమ్మెల్యేలు ఎటూకాకుండా పోతరు..

జాతీయ మీడియాతో కేటీఆర్





బుల్డోజర్ న్యాయం..

# రాజ్యాంగ వ్యతిరేకం

**నిందితుల స్థిరాస్తులనూ తొలగించవద్దు.. మా అనుమతి లేకుండా దేన్నీ కూల్చొద్దు ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కరణ కిందికే వస్తుంది..రోడ్లు, ఫుట్‌పాత్‌లు, రైల్వే మార్గాలు, జల వనరుల్ని ఆక్రమించినవాటిని తొలగించొచ్చు..మతపరమైన కట్టడాలనూ వదలొద్దు ప్రభుత్వం జడ్జి పాత్రను పోషించకూడదు..విశాఖ తరహాలో మార్గదర్శకాలు వెల్లడిస్తాం అవసరమైతే ఈసీ సాయం: సుప్రీంకోర్టు.. విచారణ అక్టోబరు 1వ తేదీకి వాయిదా**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17: పలు రాష్ట్రాల్లో అమలవుతున్న బుల్డోజర్ న్యాయం చట్టవ్యతిరేకమని, ఇక మీదట కుదరదని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అక్రమ కూల్చివేత ఒక్కటి జరిగినా.. అది రాజ్యాంగం ప్రవచించిన విలువలకు వ్యతిరేకమని తేల్చి చెప్పింది. తదుపరి విచారణ తేదీ అయిన అక్టోబరు 1వ తేదీ వరకూ తమ అనుమతి లేకుండా దేశవ్యాప్తంగా ఎక్కడా బుల్డోజర్ న్యాయం అమలు కావటానికి వీల్లేదని తెలిపింది. అయితే రోడ్లు, ఫుట్‌పాత్‌లు, రైల్వే మార్గాలు, జల వనరుల వంటి ప్రజా ఆస్తులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలకు ఈ నిషేధం వర్తించదని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం మంగళవారం

(మిగతా 2వ పేజీలో)

# సెప్టెంబరు 17ను రాజకీయం చేయడం తగదు



హైదరాబాద్, సెప్టెంబరు 17 : తెలంగాణ రాష్ట్రం.. నాలుగు కోట్ల మంది ప్రజల పిడికిలి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో అన్ని జాతులు, కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం ఇందులో ఇమిడి ఉందన్నారు. ఈ ఐక్యతను, తెలంగాణ సమైక్యతను దెబ్బతీసే విధంగా కొందరు వివాదాస్పదం చేసేందుకు ప్రయత్నించడం క్షమించరాని విషయమన్నారు. అయితే బిగించిన పిడికిలి.. కొండలనైనా పిండి చేయగలదని, ఐక్యంగా ఉండే తెలంగాణకు బిగించిన పిడికిలికి ఉన్నంత శక్తి ఉందని చెప్పారు. సెప్టెంబరు 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఈ వేడుకలను మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించింది. పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబరు 17ను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూడడం అవివేకమన్నారు. గత పాలకులు తెలంగాణ సంస్కృతి అంటే తమ ఇంటి సంస్కృతిగా, తెలంగాణ అస్థిత్వమంటే తమ కుటుంబ అస్థిత్వంగా భావించారని ఆరోపించారు. తెలంగాణ జాతి తమ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉందని భ్రమించారని ధ్వజమెత్తారు. కులమతాలకు అతీతంగా అంతా ఏకమై నిజాంనే మట్టికరిపించిన చరిత్ర తెలంగాణకు ఉందన్న విషయాన్ని విస్మరించారని అన్నారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో సాంస్కృతికంగా, ఆర్థికంగా విధ్వంసానికి గురైన తెలంగాణ పునరుజ్జీవానికి తాము కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ వేదికపై రాష్ట్రాన్ని 'ఫ్యూచర్ స్టేట్'గా

(మిగతా 2వ పేజీలో)

- ప్రజాకాంక్షల మేరకే 'ప్రజా పాలన దినోత్సవం'
- గత పదేళ్లలో సాంస్కృతిక, ఆర్థిక విధ్వంసం
- తెలంగాణ అస్తిత్వం కుటుంబ అస్తిత్వమైంది
- మా ప్రభుత్వం వచ్చాక పునరుజ్జీవానికి నాంది
- హక్కులు సాధించుకునేందుకే ఢిల్లీ పర్యటనలు
- ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే సీఎంను
- ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా ఆగదు: రేవంత్
- పబ్లిక్ గార్డెన్స్‌లో ప్రజా పాలన దినోత్సవం

# మహా నిమజ్జనం ప్రశాంతం



2లో

- ఈసారి పూర్తిగా నీళ్లలో ఖైరతాబాద్ గణేశుడు
- 25 అడుగుల లోతు.. 35 అడుగుల వెడల్పుతో వారం రోజులుగా పూడిక తీయడంతోనే
- రూ.30.01 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ
- పలుచోట్ల రూ.10 లక్షలు దాటిన వేలం
- నిమజ్జనం తీరుపై పొన్నం ఏరియల్ వ్యూ
- ఎన్‌టీఆర్ మార్గ్‌కు సీఎం.. ఏర్పాట్ల పరిశీలన
- పారిశుధ్య కార్మికులు, క్రేన్ ఆపరేటర్లతో మాట
- నిమజ్జనంపై ప్రభుత్వ వ్యవస్థల పనితీరు భేష్..
- రేవంత్ పర్యవేక్షణ అభినందనీయం: రాజాసింగ్

# ఢిల్లీ కొత్త సీఎంగా అతిషి.. ప్రకటించిన కేజ్రీవాల్

2లో





## వేలంలో లడ్డు దక్కించుకున్న శారద వేణుగోపాల్‌కు అందజేసిన అనిల్ యాదవ్

బాలాపూర్, వార్త మిర్రర్ : వెంకట సాయి ఎన్ క్లేవ్ కాలనీలో వినాయకుడి లడ్డును వేలంపాటలో రూ35000/- గెలుచుకున్న అబ్బు శారద వేణుగోపాల్ యాదవ్ కు, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16 వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లేల్ గూడ మాజీ ఎంపిటిసి శ్రీమతి ఎనుగుల అనిత అనిల్ యాదవ్, సతీష్ పవర్, కీసరి రఘునందన్ రెడ్డి , కలకొండ రాఘవేంద్ర శెట్టి , పల్ రెడ్డీ వేణుగోపాల్ రెడ్డి , విజయ్ చందర్ గౌడ్, ఏనుగుల శివకుమార్ యాదవ్ , బీసా అంజయ్య, అక్కినపల్లి జగదీష్ శెట్టి, విక్రమ్ పవర్ ప్రవీణ్ లు మరియు కాలనీవాసులు మహిళల పాల్గొన్నారు.

## మహా నిమజ్జనం ప్రశాంతం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 17 : 'గణేశ్ మహరాజ్ కీ జై'.. 'గణపతి బొప్పా మోరియా.. అగ్లే బరస్ తూ జల్దీ ఆ' అంటూ మేళతాళాలు, నృత్యాల మధ్య ఉప్పొంగిన భక్తిభావంతో కూడిన నినాదాలతో పెద్ద సంఖ్య లో భక్తులు గణనాథుడికి వీడ్కోలు పలికారు. మంగళవారం హైదరాబాద్‌లో మహా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. హుస్సేన్‌సాగర్, సరూర్‌నగర్, ఐడీఎల్ చెరువు సహా 73 చోట్ల నిమజ్జనం కోసం క్రేన్లు, ఇతర ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిభిరాలు అందుబాటులో ఉంచారు. గ్రేటర్ పరిధిలో 35 వేల మందితో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వర్షం లేకపోవడంతో భక్తులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొన్నారు. ట్యాంక్‌బండ్, ఎన్‌టీఆర్ మార్గ్ పరిసరాలు జనంతో కిక్కిరిసిపోయాయి. మహా నిమజ్జనంలో ప్రధాన ఆకర్షణ ఖైరతాబాద్ గణేషుడిదే! 70 అడుగుల శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతి మధ్యాహ్నం 1:40 గంటలకు హుస్సేన్‌సాగర్‌లో గంగమ్మ ఒడికి చేరాడు. ఉదయం 6:32 గంటలకు మొదలైన శోభాయాత్రలో వేలమంది భక్తులు పాల్గొన్నారు. 350 టన్నుల బాహుబలి క్రేన్‌తో 13 నిమిషాల్లోనే నిమజ్జన ప్రక్రియ పూర్తి చేశారు. మునుపైతే.. నిమజ్జనం చేశాక కూడా ఖైరతాబాద్ గణేషుడు నీళ్ల మీదే కనిపించేవాడు. అయితే వారం రోజులుగా 25 అడుగుల లోతు.. 35 అడుగుల వెడల్పుతో ప్రత్యేకంగా పూడిక తీయడంతో మహా గణపయ్య సంపూర్ణంగా గంగ ఒడికి చేరాడు! బాలాపూర్ గణపతి శోభాయాత్ర ఉదయం 11:20కి ప్రారంభమైంది.

## ఢిల్లీ కొత్త సీఎంగా అతిషి.. ప్రకటించిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా మంత్రి అతిషి మర్లేనాను ఆమ్‌ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. మంగళవారం ఉదయం జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో ప్రస్తుత సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆమె పేరును ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనకు ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో.. కేజ్రీవాల్ సాయంత్రంలోపు తన పదవికి రాజీనామా చేయనున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసేందుకు అరవింద్ కేజ్రీవాల్ నేడు అపాయింట్‌మెంట్ కోరారు. సాయంత్రం 4 గంటలకు ఎల్జీతో భేటీ కానున్నారు. గవర్నర్‌ను కలిసి రాజీనామాను సమర్పించనున్నారు. అయితే ఎల్జీ ఎంతవేగంగా కేజ్రీవాల్ రాజీనామాపై నిర్ణయం తీసుకుంటే.. అతిషి సీఎంగా ఎప్పుడు ప్రమాణం చేస్తారనేదానిపై స్పష్టత వస్తుంది. ఇక.. ఆప్ నుంచి కొత్త ముఖ్యమంత్రి రేసులో కేజ్రీవాల్ సతీమణి సునీత సహా పలువురి పేర్లు వినిపించాయి. చివరకు అతిషి మర్లెనకు అవకాశం దక్కింది. లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లాక.. పాలన కుంటుపడకుండా అతిషీనే చూసుకున్నారు. వివాదాలకు దూరంగా ఉంటారని ఆమెకు పేరుంది.

## ప్రపంచంతో పోటీపడేలా ప్రజాపాలన

ఖమ్మం : ప్రపంచంతోనే పోటీపడేలా రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి, సాగునీరు, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి రాష్ట్ర ప్రభత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఖమ్మం పోలీసు పరేడ్ మైదానంలో భట్టి విక్రమార్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. తెలంగాణ చరిత్రలో సెప్టెంబరు 17కు ఒక విశిష్టత ఉందన్నారు. 76 ఏళ్ల క్రితం ఇదేరోజున హైదరాబాదు సంస్థానం రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతదేశంలో అంతర్భాగమైందని చెప్పారు. విముక్తి పోరాటంలో ఖమ్మం జిల్లా కీలక పాత్ర పోషించిందన్నారు. కాగా, ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో మంగళవారం రెండో విడత దళితబంధు పథకంలో భాగంగా 847మంది లబ్ధిదారులకు సుమారు 15కోట్ల మంజూరు పత్రాలను భట్టివిక్రమార్క పంపిణీ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఈ ఏడాది నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో రూ.12 వేలు జమ చేస్తామని, ప్రతి ఏడాది ఈ డబ్బులను అందిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ నేడు దేశంలోనే అభివృద్ధి పథంలో ముందజలో ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే?శ్వరరావు తెలిపారు. కొత్తగూడెంలో నిర్వహించిన ప్రజాపాలన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ దార్శనిక పాలనలో తెలంగాణలో అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తోందన్నారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో ప్రభుత్వం రైతు రుణభారాన్ని మాఫీ చేయడంతో పాటు వ్యవసాయానికి నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను 24 గంటలపాటు అందిస్తుంటంతో రైతులు సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. సెప్టెంబరు 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు అని, ఎంతో మంది అసమాన త్యాగాల ఫలితంగానే తెలంగాణకు విముక్తి కలిగిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం రేవంత్ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందున్నదని ఆయన పేర్కొన్నారు.

## బుల్డోజర్ న్యాయం.. రాజ్యాంగ వ్యతిరేకం

ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అక్రమంగా కూల్చివేతలు కొనసాగుతున్నాయని, వాటిని అడ్డుకోవాలని కోరుతూ జమాత్ ఉలేమా ఎ హింద్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ విమెన్ దాఖలు చేసిన పిటిషన్లపై జరుపుతున్న విచారణను సుప్రీంకోర్టు కొనసాగించింది. బుల్డోజర్ కూల్చివేతలకు సంబంధించి దేశవ్యాప్తంగా వర్తించే విధంగా మార్గదర్శకాలను రూపొందిస్తామని ఈ నెల 2వ తేదీన ధర్మాసనం తెలిపిన విషయం తెలిసిందే. మంగళవారం విచారణ సందర్భంగా.. దీనిని ధర్మాసనం ప్రస్తావించింది. "ఆ ఆదేశాలు మేం జారీ చేసిన తర్వాత కూడా.. 'బుల్డోజర్ ఆగకుండా నడుస్తూనే ఉంటుంది. దానిని ఎవరు నడుపుతున్నారన్న దానిపై ఆధారపడి అది ఉంటుంది' అంటూ వ్యాఖ్యలు వినిపించాయి" అని పేర్కొంది. ఈ కేసులో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఉద్దేశించి.. 'మిష్టర్ మెహతా! మార్గదర్శకాలను రూపొందించిన తర్వాత.. ఇటువంటి అసందర్భ ప్రగల్భాలను ఆపటానికి మీ సాయం తీసుకుంటాం. అవసరమైతే ఎన్నికల సంఘాన్ని కూడా అడుగుతాం' అని పేర్కొంది. పిటిషనర్ల తరఫున న్యాయవాదులు సీయూ సింగ్, ఎంఆర్ శంషాద్, నిజాంపాషా, రష్మీసింగ్ వాదనలు వినిపించారు. సెప్టెంబరు 2వ తేదీన సుప్రీంకోర్టు ఈ అంశంపై స్పందించిన తర్వాత కూడా పలు రాష్ట్రాల్లో కూల్చివేతలు జరిగాయని తెలిపారు.

# సెప్టెంబరు 17ను రాజకీయం చేయడం తగదు

నిలబెట్టబోతున్నామన్నారు. ఇటీవల ప్రకృతి ప్రకోపానికి గురైన కేరళ లాంటి పరిస్థితి తెలంగాణకు రాకుండా పర్యావరణ పునరుజ్జీవం కల్పించేందుకే హైడ్రాను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

### అమరుల త్యాగాలను పలుచన చేయొద్దు..

"తెలంగాణ బానిస సంకెళ్లను తెంచిన చరిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబరు 17న ఇదే హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. తెలంగాణ అంటే త్యాగం. ఆ త్యాగాలకు ఆద్యుడు దొడ్డి కొమురయ్య. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణత్యాగాలు చేశారు. ఆనాటి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఘననివాళి అర్పిస్తున్నా. సెప్టెంబరు 17 తెలంగాణ ప్రస్థానంలో కీలకమైన రోజు. ఈ శుభదినాన్ని ఎలా నిర్వచించుకోవాలన్న విషయంలో ఇప్పటివరకు భిన్నాభిప్రాయాలున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించాం. స్వప్రయోజనాల కోసం నాటి అమరుల త్యాగాలను పలుచన చేసేలా ప్రవర్తించడం సరికాదని ప్రజా ప్రభుత్వం భావించింది. అందుకే.. ఈ శుభదినానికి ప్రజా కోణాన్ని జోడిస్తూ ప్రజా పాలన దినోత్సవంగా నామకరణం చేశాం. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష. నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి. మనం జాగ్రత్తగా గమనిస్తే.. తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. ఇది నాలుగు కోట్ల ప్రజల పిడికిలి.. పోరాటానికి సంకేతం. ఇది ఎప్పటికీ అలాగే ఉండాలి. పెత్తందార్లపై, నియంతలపై ఎప్పటికీ పోరాట సంకేతంగా ఉండాలి. గడచిన పదేళ్లలో తెలంగాణ నియంత పాలనలో మగ్గిపోయింది. ఆ బానిస సంకెళ్లను తెంచడానికి సెప్టెంబరు 17 మాకు స్ఫూర్తి.

### కుటుంబ అస్తిత్వంగా భావించారు

ప్రాణత్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా, బాధ్యతగా ఉండాలి. ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ఉండాలి. మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ఆ దిశగానే అడుగులు వేస్తున్నాం. పదేళ్లలో విధ్వంసమైన తెలంగాణను సాంస్కృతికంగా, ఆర్థికంగా పునరుజ్జీవం చేయాల్సిన అవసరాన్ని గుర్తించాం. గత పాలకులు తెలంగాణను కుటుంబ అస్తిత్వంగా భావించారు. మేం అధికారంలోకి రాగానే సాంస్కృతిక పునరుజ్జీవానికి నాంది పలికాం. అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారు. 7 లక్షల కోట్ల అప్పు.. ప్రతి నెలా 6500 కోట్ల మేర అసలు, వడ్డీ కలిపి బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితుల్లో మేం బాధ్యతలు స్వీకరించాం. అప్పుల పునర్వ్యవస్థీకరణ ద్వారా పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. కేంద్రం నుంచి మనకు హక్కుగా రావాల్సిన ప్రతి పైసాతెచ్చుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ విషయంలో భేషజాలకు పోకుండా నేనే స్వయంగా పలుసార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధానితో సహా కేంద్ర మంత్రులందరికీ వినతి పత్రాలు ఇస్తున్నాం.

### ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు

నా ఢిల్లీ పర్యటనల మీద కొందరు విమర్శలు చేస్తున్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేను ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు.. పని చేసే ముఖ్యమంత్రిని. నా స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీకి వెళ్లడం లేదు. ఢిల్లీ ఏ పాకిస్థాన్ లోనో, బంగ్లాదేశ్‌లోనో లేదు. అది మన దేశ రాజధాని. ఇది ఫెడరల్ వ్యవస్థ. రాష్ట్రాలకు, కేంద్రానికి మధ్య అనేక అంశాలుంటాయి. రాష్ట్రం నుంచి మనం పన్నుల రూపంలో కొన్ని వేల కోట్లు కడుతున్నాం. అందులో మన వాటా తిరిగి తెచ్చుకోవడం మన హక్కు. ఆ హక్కుల సాధన కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీకి వెళతా. ఇటీవల 16వ ఆర్థిక సంఘం ముందు కూడా గట్టిగా మన వాదనలు వినిపించాం. మన రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై 'ఫ్యూచర్ స్టేట్' గా ప్రచారం చేస్తున్నాం. పెట్టుబడుల ఆకర్షణలో ఇదొక వ్యూహాత్మక ప్రయత్నం. ఇటీవల బేగరి కంచె వద్ద



ఫోర్త్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. మూసీ సుందరీకరణ హైదరాబాద్ రూపురేఖలను మార్చేస్తుందనడంలో సందేహం లేదు.

### కేరళ లాంటి పరిస్థితి రాకూడదు

తెలంగాణ క్లీన్ స్టేట్‌గా కూడా ఉండాల్సిన అవసరం ఉంది. ఆర్థిక, సాంస్కృతిక పునరుజ్జీవంతోపాటు పర్యావరణ పునరుజ్జీవం కూడా జరగాలి. అందుకే హైడ్రాను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు లేక్ సిటీగా పేరు పొందిన హైదరాబాద్.. ఫ్లడ్స్ సిటీగా దిగజారిపోవడానికి కారణం గత పదేళ్ల పాలకుల పాపమే. వాటి ప్రక్షాళన కోసమే హైడ్రా ఏర్పాటు చేశాం. ఇటీవల కేరళలో ప్రకృతి విలయతాండవం మనం చూశాం. ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రాకూడదు. హైడ్రా వెనుక రాజకీయ కోణం లేదు.. స్వార్థం లేదు. అదొక పవిత్ర కార్యం.. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. కొందరు భూ మాఫియాగాళ్లు పేదలను ముందు పెట్టి హైడ్రా లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నంలో ఉన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా హైడ్రా ఆగదు. హైదరాబాద్ భవిష్యత్తుకు హైడ్రా గ్యారెంటీ ఇస్తుంది. సంక్షేమం విషయంలో కాంగ్రెసకు ట్రాక్ రికార్డు ఉంది. మా రికార్డును మేమే తిరగరాస్తున్నాం. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఏకకాలంలో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. 87 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా లబ్ధి పొందారు. రూ.500కే వంట గ్యాస్ ఇచ్చి 43 లక్షల కుటుంబాలకు మేలు చేశాం. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగం ఉన్న ఇళ్లకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం.

### ఈ ఏడాదిలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు..


ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించబోతున్నాం. నేతన్నల కోసం ఇటీవల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీని ప్రారంభించుకున్నాం. తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాదిరాయి వేశాం. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం. గ్రూప్-1 ప్రాథమిక పరీక్షలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశాం. 11,062 పోస్టులతో ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ నిర్వహించాం. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నాం. గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.5 లక్షలు ఇవ్వాలని నిర్ణయించాం. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా పాలన ఉంటుంది. సెప్టెంబరు 17 ఇకపై ప్రజా పాలన దినోత్సవం. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే... మా కార్యాచరణ" అని సీఎం రేవంత్ అన్నారు. అంతకుముందు ఉదయం నాంపల్లిలోని అమరవీరుల స్తూపానికి సీఎం నివాళులర్పించారు.

# మైనర్‌గా ఉన్నప్పటి నుంచే కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపులు

### దీనిపై విచారణ జరుపుతున్నాం.. కొన్ని ఆధారాలు దొరికాయి

### 90 రోజుల్లో నివేదిక: టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్

నృత్య దర్శకుడు జానీ తనపై చేసిన లైంగిక వేధింపుల గురించి బాధితురాలు చేసిన ఫిర్యాదుపై నార్సింగ్ పోలీసులు ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి విచారణ చేపెట్టారు. అలాగే టాలీవుడ్ లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ మంగళవారం ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసింది. ఈ ప్యానెల్ ఛైర్‌పర్సన్, నటి ఝాన్సీ, తమ్మారెడ్డి భరద్వాజ దామోదర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఝాన్సీ మాట్లాడుతూ 'ఇద్దరు ప్రముఖ కొరియోగ్రాఫర్స్ మధ్య ఉన్న మేటర్ ఇది. చిత్ర పరిశ్రమ అనేది అన్ ఆర్గనైజ్‌డ్ సెక్టార్. మహిళల రక్షణ కోసం ఇక్కడ సరైన గైడ్‌లైన్స్ లేవు. డిఫరెంట్ వింగ్స్‌లో పరిశ్రమ పని చేస్తుంది కాబట్టి ఏ రకమైన గైడ్ లైన్స్ ఉండాలనేది ప్రభుత్వంతోచర్చించాలి. అయితే తెలుగు చిత్ర పరిశ్రమలో లైంగిక వేదింపులు లేవు అని మేం చెప్పడం లేదు.ఇతర భాషల పరిశ్రమలో ఉన్న సమస్యలు, సెక్సువల్ హరాసమెంట్ ఇక్కడ కూడా ఉంది, ఇద్దరు కొరియోగ్రాఫర్ల మధ్య జరిగిన వ్యవహారం ఇది. వాళ్ల పేర్లు బయట పెట్టదలచుకోలేదు ఒక హయ్యర్ పొజిషన్‌లో ఉన్న వ్యక్తి మీద ఆరోపణ వచ్చింది. బాధితురాలు మైనర్‌గా ఉన్న దగ్గర నుంచి పని చేస్తోంది. ఆమె మొదట మీడియా ఛానల్స్‌ను ఎప్రోచ్ అయింది. ఇది మీడియాలో వస్తే చాలా పెద్ద ఇష్యూ అవుతుంది కనుక నువ్వు ఛాంబర్‌కు వెళ్లమని మీడియా వారు భరద్వాజ దగ్గరకి, సుప్రియ దగ్గరకు వెళ్లమని సలహా ఇచ్చారు. పరిశ్రమలో నాకు వర్క్ కావాలి అని ఆమె ఛాంబర్ ముందు వచ్చింది. పని ఇస్తామని చెప్పి వేధిస్తున్నారని వచ్చింది. ఫెడరేషన్ ద్వారా ఛాంబర్ ఆమెకి కార్డు ఇప్పించింది. అయితే కార్డు ఇవ్వడం వెనుక సెక్సువల్ హరాసమెంట్ ఉందనే విషయం ఆమెతో మాట్లాడిన



తర్వాత మాకు అర్థమైంది. అయితే సెక్సువల్ హరాస్‌మెంట్ అనేది వర్క్ ప్లేస్‌లో కాదని తెలిసింది. ఆమె కంప్లయింట్ రికార్డ్ చేశాం. ఆ కొరియాగ్రాఫర్ స్టేట్‌మెంట్ కూడా రికార్డ్ చేశాం. లీగల్‌గా, మెడికల్‌గా పోలీసుల సాయం తీసుకోవడానికి భూమిక అనే ఎన్జీఓ సపోర్ట్‌గా నిలిచింది. వర్క్ పేరుతో ఆ మైనర్ యువతి మీద వేధింపులు జరిగాయి. దీని మీద ఎంక్వయిరీ జరుగుతోంది. ఆదారాలు కొన్ని దొరికాయి. గైడ్‌లైన్స్ ప్రకారం మాకు 90 రోజుల గడువు ఉంది. దానిలోపే పని పూర్తి చేసి రిపోర్ట్ ఇస్తాం. వర్క్ ప్లేస్‌లో మహిళలకు భద్రత కల్పించాలనీ, ఇది సురక్షిత ప్రదేశమని నిరూపించాలని మా తపన.' అని చెప్పారు. తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ 'ఇలాంటి కేసుల కోసమే 2013లో 'ఆసరా' ఏర్పాటు చేశాం. 2018లో ఈ ప్యానెల్ పెట్టాం. పరిశ్రమలో మహిళలు సేఫ్‌గా ఉంటారని చెప్పడానికే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం' అన్నారు.

# హైకోర్టు తీర్పుతో రేవంత్‌రెడ్డికి భయం

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : 'ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పుతో సీఎం రేవంత్‌రెడ్డికి భయం పట్టుకున్నది. అందుకే పిచ్చికూతలు కూస్తున్నారు' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్టీ ఫిరాయింపులు, సెక్రటేరియట్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం తదితర పరిణామాలపై ఆయన ఓ జాతీయ న్యూస్ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు.

### ఫిరాయింపులపై

### ప్రభుత్వ వైఖరి ఎలా ఉందని భావిస్తున్నారు?

మేం మొదటి నుంచి చెప్తున్నాం. చట్టం కండ్లుగప్పి ఎంతో కాలం ఉండలేరు. హై కోర్టు తీర్పు తర్వాత మంత్రి, ముఖ్య మం త్రి చేస్తున్న వ్యాఖ్యలే సాక్ష్యం. సీఎం రేవంత్‌రెడ్డి మా పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేల ఇండ్ల చుట్టూ తిరిగి కండువాలు కప్పితే.. మంత్రి శ్రీధర్‌బాబు వాళ్లు వాళ్లు చూసుకోవాలంటరు.. వాళ్ల పార్టీతో మాకేం సంబం ధం అంటరు.. 10 మంది బీఆర్‌ఎస్ ఎ మ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకొని హై కోర్టు తీర్పు రాగానే సన్నాయి నొక్కులు నొక్కు తున్నరు. మంత్రి, సీఎం ఎవరిని పిచ్చోళ్లను చే స్తున్నట్టు? కండువా కప్పినోడిది తప్పా? మాకేం సంబంధం లేదన్న నోడిది తప్పా? వాళ్లే తేల్చుకోవాలి. ఫిరాయింపుల నిషేధ చట్టం విషయంలో సుప్రీం కోర్టు మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పడం తో నాటకాలు మొదలయ్యాయి. పార్టీ మా రిన ఎమ్మెల్యేలు ఎటూ కాకుండ పోతరు.

### రాజీవ్‌గాంధీ విగ్రహంపై అభ్యంతరం ఎందుకు?

తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టినందుకే మా అభ్యంతరం. దేశంలో, రాష్ట్రంలో రా జీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ, నెహ్రూ పేర్లతో అనేక సంస్థలు ఉన్నాయి. తెలంగాణ ఔటర్ రింగ్‌రోడ్డుకు నెహ్రూ, యూనివర్సిటీకి ఇందిరాగాంధీ (ఇగ్నో), విమానాశ్రయానికి, స్టేట్ హైవేస్‌కు రాజీవ్‌గాంధీ పేర్లున్నాయి. వాటికి మేమెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. ఒక్కపేరు కూడా మార్చలేదు. మాజీ ప్రధానిగా దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలను మేమేనాడూ విస్మరించలేదు. వారి కీర్తిని తగ్గించలేదు. కానీ, తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా రాజీవగాంధీ విగ్రహం పెట్టడాన్ని మేం వ్యతిరేకిస్తున్నాం. తెలంగాణ అమరులకు నివాళిగా అమరజ్యోతి ని ర్మించుకున్నాం. కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకు న్నాం. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించి కుర్చీని కాపాడుకోవటం కోసం సోనియా, రాహుల్‌దగ్గర మార్కులు కొట్టేయటం కోసమే సీఎం రేవంత్‌రెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టాడు. అసలా విగ్రహం రాజీవ్‌గాంధీది కాదు రాహుల్‌గాంధీదని అంటున్నారు. ఆ వివాదంతో మాకు సంబంధం లేదు.

### కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల

### ఆర్థిక సంక్షోభంపై మీరేమంటారు?

అధికారం కోసం హామీలిచ్చి ప్రజలను మోసం చేయవచ్చ న్నదే కాంగ్రెస్ విధానం గా మారింది. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో హామీలిచ్చారు. తెలంగాణ లో 6 గ్యారెంటీలు అందులో 420 హామీ లు. ఎన్నికల సమయ ంలో అరచేతిలో వై కుంఠాన్ని చూపారు. కానీ జరిగింది శూన్యం. హిమాచల్‌ప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేం దుకు గంజాయి సాగు ను చట్టబద్ధం చేస్తామంటున్నారు. దీనిపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి.

### లా అండ్ ఆర్డర్‌పై మీ కామెంట్

అసలు రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా? 30 రోజుల్లో 13 హత్యలు.. పత్రికల పతాక శీర్షికల్లో 'ఈ నగరానికి ఏమైంది?' వంటి కథనాలు వచ్చినయ్. ఉసిగొలిపే చర్యలు తప్ప బాధ్యతాయుత పాలన సాగుతున్నదా? పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడైనా ఇలాంటి పరిస్థితిని చూశామా? అని ప్రజలు బాధపడుతున్నా రు. ఇప్పుడు ఒక్క శాంతిభద్రతలే కాదు.. రాష్ట్రంలో పాలన మొత్తం గాడితప్పింది.



## జలాల్పూర్ గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ పై అవగాహన కల్పించిన గోపి రజక

**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు పోటీ చేయాలి - ఎక్మయ్ వెంకటయ్య**

వికారాబాద్, సెప్టెంబర్17( వార్త మిర్రర్ )

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జలాల్పూర్ గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి అశోక్ జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటయ్య అధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామ సంఘం నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, అన్నారం సాయిలు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే ఏకైక కులం ధోభీలు కాబట్టి దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కలిగి ఉండాలి కాని భిన్న రిజర్వేషన్లు ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా మిగతా 11 రాష్ట్రాల్లో ఓబీసీలుగా కొనసాగుతున్నారు.రజకులకు ఎస్సీ రిజర్వేషన్ లేకపోవడం వల్ల ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగ ప్రమోషన్స్ లో,ఉన్నత చదువులలో ఫెలోషిప్ లు రాకపోవడంతో చాలా వెనుబడుతున్నామని , ఎస్సీలో ఉంటే ఎస్సీ కార్పొరేషన్ లోన్లు, దళిత బంధు, మూడు ఎకరాల భూమి ఇతరత్రా పతకాలు వస్తామని ముఖ్యంగా మహిళలకు రక్షణ ఉంటుందని అన్నారు.17 నియోజకవర్గాలలో ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా సీనియర్ నాయకులు సి.వెంకటయ్య ఎక్మయ్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసి గెలిచేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశానికి శ్యాం , నవీన్ , నరేష్, ముకుంద,ముత్యప్ప,మొగులప్ప, అశోక్, సంజీవ, బిచ్చప్ప,నర్సిములు,శివప్ప, బంటు మొగులప్ప ,వెంకటప్ప,రాములమ్మ పాల్గొన్నారు.

## తెలంగాణ అమెచ్యూర్ బాడీ బిల్డింగ్ సెండ్ ఫిట్నెస్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో

**- బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ లో 65 కేజీ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించిన మహమ్మద్ ముస్తఫా**



ఎల్ బి నగర్: వార్త మిర్రర్ ప్రతినిధి ముషీరాబాద్ కృష్ణ కన్వెన్షన్ హాల్లో ఆర్గనైజర్ షేక్ సైదా ఆజా హుస్సేన్, మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చైర్మన్ హకీమ్ హుస్సేన్, ఆధ్వర్యంలో సయ్యద్ హకీమ్ హుస్సేన్ క్లాసిక్-20 24 38.వ మిస్టర్ అండ్ మిస్ సౌత్ ఇండియా సెలక్షన్ ట్రయల్ ఓపెన్ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్స్ లో 55 కేజీ 60 కేజీ 65 కేజీ 75 కేజీ 80 కేజీ 85 కేజీ బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ నిర్వహించారు, ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ ముస్తఫా 65 కేజీ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించారు, ముస్తఫా అని పలువురు నాయకులు, జిమ్ ట్రేట్కనర్లు అభినందించారు




## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**- రక్తదానం చేసిన - బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శీను**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ సందర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా గుజ్జ గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శీను రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను,పబ్బు వంశీ, సిలివేరు భాస్కర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిది సెప్టెంబర్ 17 : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ యం.యల్.ఏ క్యాంప్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది అనంతరం చందన చెరువు కట్ట పైన గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళుర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ,ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి,కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యురాలు స్నేహాలత,బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో నగర్ లో దైవత్వం ఉట్టిపడేలా నిమజ్జనోత్సవానికి వెళ్తున్న గణనాధులకు ఘన స్వాగతం పలికిన

**తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం మరియు ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ఆధ్వర్యంలో**

ఆటోనగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా ఆటోనగర్ నుండి అబ్దుల్లాపూర్ మెట్టు చెరువులో నిమజ్జనానికి వెళుతున్న గణనాదులకు తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందా రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూడిద రామ్ రెడ్డి మరియు ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం తెలియజేయడం కోసం ఆటోనగర్ మెయిన్ రోడ్డు పక్కన వేదికను ఏర్పాటు చేయడం జరిగింది అసోసియేషన్ సభ్యులందరు నిమజ్జనాల కోసం వెళుతున్న గణనాధులపై పూలు వెదచల్లుతూ,హిందూ భక్తులందరికీ ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భారతదేశంలో ముంబై మరియు భాగ్యనగరంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఈ నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటారని అన్నారు ఈరోజు వినాయక నిమజ్జనం సందర్భంగా నిమజ్జనానికి వెళుతున్న వినాయకులకు స్వాగతం తెలియజేయడం కోసం ఒక వేదికను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఈ సంస్కృతి బాలాపూర్ నుండి వయా చార్మినార్ ట్యాంక్బండ్ కు వెళ్తున్న గణనాధులకు హిందూ బంధువులందరూ తమకు తోచిన విధంగా సహాయం చేస్తారని ఆ సంస్కృతి ఇవాళ ఎల్బీనగర్ మరియు వనస్థలిపురం దాటి ఆటోనగర్ వరకు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఆటోనగర్ లో ప్రారంభించినటువంటి తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందా రెడ్డి ని మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు



బూడిద రాంరెడ్డిని సుర్వి రాజుగౌడ్ ని మరియు ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం సభ్యులను వారు అభినందించారు కులాలుగా విడిపోయి ఏరులై పారుతున్న హిందువులందరిని ఏకం చేసే పండుగ వినాయక చవితి అని భవిష్యత్తులో ఎవరు ఏయే రాజకీయ పార్టీలలో ఉన్నా కూడా హిందువులందరూ ఏకతాటి మీదికి రావాల్సిన తరుణం ఆసన్నమైందని హిందువులలో ఐకమత్యం లేకపోవడం వల్లనే ఇవాళ ఎన్నో రాష్ట్రాలలో హిందువులు మైనారిటీలయ్యారని వారికి సందర్భంగా గుర్తు చేసి హిందువులలో ఐకమత్యం పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు చేసిన అసోసియేషన్ నాయకులను వారు అభినందించారు ఈ కార్యక్రమంలో ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాల్వ కొండల్ రెడ్డి, నాయకులు జంగారెడ్డి ,సింహాద్రి యాదవ్ , అంజయ్య గౌడ్, ఆకుల శ్రీను ,బొమ్మిరెడ్డి సత్తిరెడ్డి, దేవుని బోయిన మహేష్ యాదవ్, బాత్క శేఖర్ యాదవ్, సుర్వి రవి గౌడ్, గోదుమగడ్డ జంగారెడ్డి, రవీందర్ గౌడ్ బచ్చ రాజేందర్, అంతటి నరేష్ గౌడ్, సుర్వి మహేష్ గౌడ్, పందుల నాగేష్ గౌడ్, ముచ్చర్ల లింగస్వామి యాదవ్, ఆవుల లింగస్వామి యాదవ్ ,సైదులు గౌడ్, కృష్ణ యాదవ్ ,చందు, మరియు ఇసుక లారీల యజమానులు పాల్గొన్నారు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 17:-( వార్త మిర్రర్) ఎంసీపీఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలో ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భీమిరెడ్డి నర్సింహారెడ్డి విగ్రహం వద్ద వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ ముగింపు సభ పోతుగంటి కాశి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఎంసిపిఐయు ఎర్ర జెండాను కేంద్ర కమిటీ సభ్యులు, జిల్లా ఇంచార్జ్ గోనె కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు కేంద్ర, రాష్ట్ర నాయకులు కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, ఎస్కే.నజీర్, వస్కుల మట్టయ్యలు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించింది భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్, దేవులపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులన్నారు. సాయుధ పోరాట లక్ష్యాలు నేటికీ నెరవేరలేదన్నారు. మట్టి మనుషులకు విప్లవ ఓనమాలు నేర్పిన భీమిరెడ్డి నర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్ గార్ల ఆశయ సాధన కోసం పోరాడాలన్నారు. వెట్టి చాకిరీ నుంచి, నిజాం రజాకార్ల, భూస్వాముల్యలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం సాగిందన్నారు. 3వేల గ్రామాలలో విస్తరించి ఎర్రజెండా నాయకత్వంలో పనిచేసినారాన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో రైతాంగ సాయుధ పోరాటం జరిగి ఉండకపోతే హైదరాబాద్ భారతదేశంలో విలీనమయ్యే పరిస్థితి



ఉండేది కాదన్నారు, ఇది ఎర్రజెండా కమ్యూనిస్టుల విజయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగానే తెలంగాణలో నేటికీ అనేక ఉద్యమాలు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు భరత్, సోమన్న, జ్యోతి, ఉగ్రయ్య, మారయ్య, కోటయ్య,కిరణ్, సందీప్, మురళి, హరి, ప్రశాంత్, పవన్,లింగమ్మ, ఇమ్మానుయేల్, లక్ష్మణ్, రామకృష్ణ పాల్గొన్నారు



## పద్మావతి కాలనీ వినాయక విగ్రహ దాత బండారు సుధాకర్ రెడ్డి- మాధవి దంపతులను సన్మానించిన

**- సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు**

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17

హయత్ నగర్ సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ లో నెలకొల్పిన మహాగణపతి విగ్రహ దాత బండారు సుధాకర్ రెడ్డి- మాధవి దంపతులను వినాయకుడి మండపంలో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా సన్మాన గ్రహీత బండారు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ వాతావరణంలో సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహిస్తారని కమిటీని కొనియాడారు, ఈ వినాయక చవితి పర్వదినాన ఆ గణపతి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నానని తెలిపారు. సన్మానం అనంతరం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జన శోభాయాత్రను ఘనంగా యువకుల ఆటపాటలతో చిన్నారుల నృత్యాలతో వినాయకుడిని పద్మావతి కాలనీ హయత్ నగర్ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాయి పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు వి.దయాకర్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ బండారు సుధాకర్ రెడ్డి, సెక్రటరీ కె. పూర్ణచంద్రరావు ,ట్రెజరర్ శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులు పి బలవంత రెడ్డి, బి యాదగిరి గౌడ్, ప్రెసిడెంట్ బాల కోటిరెడ్డి, ముఖ్య సలహాదారులు మహేందర్ రెడ్డి, పద్మావతి కాలనీ ప్రజలు మహిళలు చిన్నపిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని నిమజ్జన యాత్రను విజయవంతం చేశారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన "ప్రజా పాలన" వేడుకలు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 17.

తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్య కమీషనర్ ఏ.శ్రీదేవసేన (సీసీఈ) ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆ కళాశాల ఆవరణలో జాతీయ జెండాను ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ఎగురవేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ,రాచరిక వ్యవస్థను నిర్మూలించడానికి అప్పటి భారత దేశ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో హెూం మినిస్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సంస్థానాల విలీనంలో భాగంగా "సైనిక చర్య"ను చేపట్టి, హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేసి,తెలంగాణ ప్రజా పాలనకు అంకురార్పణ చేశారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పాటు కోసం అసువులు బాసిన అమర వీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారు పేర్కొన్నారు. ఈ వేడుకలలో కళాశాల బోధన సిబ్బంది దేవన్న,రాజేందర్, మనోజ్ కుమార్, గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్యలతో పాటు బోధనేతర సిబ్బంది లక్ష్మి నారాయణ, బాబు, శ్రీనివాస్, లింగంలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం "జై తెలంగాణ - జై జై తెలంగాణ - తెలంగాణ రాష్ట్ర అమర వీరులకు జోహార్లు జోహార్లు" అంటూ నినాదాలు చేశారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాను ఎగరవేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ( సి ఐ) పి. నాగరాజు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో ఫ్రెండ్లీ పోలీస్ గా మెలగాలని వారికి న్యాయం జరిగేలా చూడాలని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపాలని అన్నారు, గణేష్ నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఎస్సైలు కానిస్టేబుల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



## మండల కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 17:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 మంగళవారం రోజున ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మేడిపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వసంత, భీమారం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రవి కిరణ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పద్మావతి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి సహిద్ అలీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మిట్టపల్లి రమ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్యామ్ రాజ్ లు వారి యొక్క కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతేకాకుండా ఉమ్మడి మేడిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శిలు, వివిధ పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షులు ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.





## మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

మిర్యాలగూడ , సెప్టెంబర్ 17:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించేందుకు అనుమతి కోరుతు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్టు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటి తెలిపారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ కు ప్రజలు తరచు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కు పోవడం వల్ల అక్కడ రద్దీ, పని భారం ఎక్కువ అవుతున్నదని, మిర్యాలగూడ డివిజన్ స్థాయి ప్రజావాణి ఏర్పాటు చేస్తే డివిజన్ స్థాయి అధికారులతో సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని, డివిజన్ స్థాయిలో ప్రజావాని నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్టు తెలిపారు. ప్రభుత్వం నుండి అనుమతి రాగానే ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. మిర్యాలగూడ డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఋణమాఫీ కానీ రైతుల సర్వే, ఇంటింటికీ ఓటరు నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూన్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న,



## మహేశ్వరాన్ని మున్సిపాలిటీగా చేస్తాం.

### ఫోర్త్ సిటీ పనులకు త్వరలో శ్రీకారం

### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో వేం నరేందర్ రెడ్డితో కేఎల్ఆర్ చర్చ

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 : మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా అభివృద్ధి జరగబోతుందని పదేపదే కేఎల్ఆర్ చెప్పిన మాటలు నిజం కాబోతున్నాయి.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కాసేపు భేటీ అయ్యారు కేఎల్ఆర్. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఫోర్త్ సిటీలో విద్య, వైద్య, మెట్రో, రహదారుల అభివృద్ధిపై కేఎల్ఆర్ విజన్ తో వెళ్తున్నారని దానికి అనుగుణంగా భవిష్యత్ లో పనులను ప్రారంభిస్తామని కలెక్టర్ శశాంకశర్మ, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు.మహేశ్వరం మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా మార్చితే మరింత అభివృద్ధి చెంది మౌలిక వసతుల కల్పన పెరుగుతుందని కిచ్చెన్న చెప్పారు.విదేశాల్లో ఉన్న మెరగైన విద్యసంస్థలను ఫోర్త్ సిటీలో నెలకొల్పి మన విద్యార్థులకు నైపుణ్యాలను పెంచుతామని కే.లక్ష్మారెడ్డి అన్నారు. భూముల విలువ భారీగా పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, లాజర్, రాజునాయక్, డిల్లి శ్రీధర్, నరసింహ సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



మిర్యాలగూడ సెప్టెంబర్ 17:- (వార్త మిర్రర్) మిర్యాలగూడలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం వివిధ కార్యాలయలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపాలిటీలో చైర్మన్ తిరునగరు భార్గవ్, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్, ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్.మమత, పశువైద్య శాలలో ఎడి డాక్టర్ శంకర్ రావు, ఒన్, టూ, రూరల్ పోలీస్ స్టేషన్ లలో ఇన్స్పెక్టర్లు కోట కరుణాకర్, పి.నాగార్జున, కె. వీరబాబు, వైద్యారోగ్య శాఖ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావాణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సమరథ్ శ్రీనివాస్, పంచాయతీ డివిజన్ లో డియల్పిఓ రాఘవరావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వీట్స్ పంపిణీ చేశారు.



## బాలాపూర్ గణేష్ నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 : ప్రపంచంలోనే అతి ఖ్యాతిగాంచిన బాలాపూర్ భారీ గణనాథుడి లడ్డు వేలం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి వేలదిగా తరలివచ్చిన జనం. ఎమ్మెల్యే మాట్లాడుతు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితికి అభినందనలు తెలుపుతూ ప్రపంచంలోనే ఖ్యాతిగాంచిన బాలాపూర్ వినాయకుడి లడ్డు అతి పవిత్రమైనదని ఎన్నో మహిమలతో కూడుకున్నటువంటి లడ్డు ప్రతి సంవత్సరం లక్షల్లో వేలం పాట పాడుతున్నారని ఆ భగవంతుడి ఆశీస్సులు ఆ లడ్డు కొన్న వారి పైన మరియు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరి పైన చల్లని చూపు ఉండాలని ప్రతి సంవత్సరం విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా అంచలంచలుగా తీర్చిదిద్దిన ఘనత బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అని అభినందించారు. అంతేకాకుండా నిమర్జనం ఊరేగింపు యాత్రలో అన్ని జాగ్రత్తలు పాటించి ముందుకు సాగాలని గణేష్ ఉత్సవ సమితిని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ సమితి అధ్యక్షులు, మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న కాంగ్రెస్, బీజేపీలు

### - సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులు



మిర్యాలగూడ, సెప్టెంబర్:-17 (వార్త మిర్రర్) తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఓట్ల కోసం కాంగ్రెస్ బిజెపి పార్టీలు చరిత్రను వక్రీకరిస్తున్నాయని, సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయం నుండి శెట్టి పాలెం పచ్చరిగడ్డ మొల్కపట్నం మీదుగా రావులపెంట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రావులపెంటలోని సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోరాటంలో అమరులైన పుట్ట మల్లయ్య భార్య లక్ష్మమ్మకు సీనియర్ నాయకులైన చింతకుంట్ల రాములు, గాదె పద్మ, బంగారయ్య లకు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా జరిగిన వారోత్సవాల ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ విముక్తి కోసం కమ్యూనిస్టులు విరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు నిజాం నవాబుకు వ్యతిరేకంగా కులమతాలకతీతంగా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని చెప్పారు ఆనాడు బిజెపి పార్టీ లేదని, అప్పుడు జరిగిన పోరాటం భూస్వామ్యులు నిజాం నవాబులకు వ్యతిరేకంగా పేద ప్రజలు చేసిన పోరాటం అని చెప్పారు కానీ బిజెపి నాయకులు దానిని ముస్లిం, హిందువుల పోరాటంగా చిత్రీకరించి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజాం నవాబు పాలనలో కీలకంగా ఉన్న నాయకులకు పదవులు ఇచ్చి కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేసేందుకు కుట్రలు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిజాం నవాబుకు మద్దతు తెలిపిందని ఇప్పుడు ప్రజా పాలన పేరిట దినోత్సవం నిర్వహించి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. 4000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు పేదలు ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు ఆనాటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చిత్రీకరించే మోసాలను పసిగట్టి చైతన్యవంతులు కావాలని కోరారు. అమరవీరుల ఆశయాలను సాధించేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు ముందుంటారన్నారు. వారోత్సవాలు జరిగే సమయంలో సిపిఐ ఎం పార్టీ శాఖ మండల మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలను అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, పోలె బోయిన వరలక్ష్మి, ఆయూబ్, నాయకులు శ్రీనివాస్, దేశిరం నాయక్, సత్యనారాయణ రావు, వాడపల్లి రమేష్, మాధవ రెడ్డి, కోటి రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి,కె. రమేష్, అరుణ, గోవర్ధనా, నాగిరెడ్డి, కుర్ర సైదా లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో నాలుగు ఫ్లైఓవర్స్ నిర్మాణానికి నేడు మంత్రులచే భూమి పూజ

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ సెప్టెంబర్ 17:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం నార్కట్ పల్లి - అద్దంకి, బై పాస్ రోడ్డుపై నాలుగు ఫ్లై ఓవర్లకు ఈ నెల 18న రాష్ట్ర మంత్రులు భూమి పూజ చేయనున్నారని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం వై జంక్షన్ వద్ద రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పౌర సరఫరాల, నీటిపారుదల శాఖ శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో 4 ఫ్లైఓవర్స్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో మహబూబాబాద్ జిల్లాలో వరద బాధితులకు రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో 30 టన్నుల బియ్యం పంపడం ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొంటారన్నారన్నారు. భూమి పూజ స్థలాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించాలని తెలిపారు. వారికి తమ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు సూచనలు చేసినట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. కానీ పట్టణ ప్రజలు ఈదులగూడెం నుండి మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా కోదాడ -జడ్చర్ల జాతీయ రోడ్డు పట్టణము నుంచ లేక నూతనంగా నిర్మించే ఫ్లై ఓవర్ ద్వారా రాపుకపోకలు జరుగుతాయా అని ప్రజలు అనుకుంటున్నారు. పట్టణం గుండా జాతీయ రహదారిపై వెళ్లే భారీ వాహనాలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఈ ఫ్లైఓవర్ నిర్మాణాలను చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలనీ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం

దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్::భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ దేవరకొండ ఎమ్మార్వో ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ యాదగిరి సార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉందని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పెడ చవు నా పెడుతూ విద్యను విస్మరిస్తుందని అన్నారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలనీ జిల్లా వ్యాప్తంగా నిర్వహించినటువంటి మోటార్ సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ దృష్టికి వచ్చినటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు,రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు అస్తవ్యస్తంగా మారాయని వాటిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని గురుకులాల్లో సబ్జెక్టులు సరిపడా టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా సొంత భవనా లేక వానొస్తే వలవల గాలు వస్తే గలగల అన్నట్టు మాదిరిగా గురుకుల విద్యార్థుల పరిస్థితి నెలకొందని,రాష్ట్రంలో ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులకు ఇంతవరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల అకౌంట్ లో పడక తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని పెండింగ్లో ఉన్న ఎన్ని, ?8,932 వేల కోట్ల రూపాయలను విడుదల చేసి రాష్ట్రప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గా విద్యార్థులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జునైదు,శివకుమార్,నూతన్, సాయి అంజేశ్వర్, వికాస్,బన్నీ, ముజా హైకిరలి తదితరులు పాల్గొన్నారు.




## సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17.... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి డివిజన్ అధ్యక్షుడు హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో సంజీవ పురం చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించి అనం తరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి యొక్క 74వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కంటె స్టెంట్ కార్పొరేటర్ మేకల కీర్తి అర్షకిరణ్ ఆధ్వర్యంలో వారసిగూడ వృద్ధుల అనాధాశ్రమంలో కేక్ కట్ చేయడం జరిగింది. అందరికీ స్వీట్స్ మరియు పండ్లు మరియు జ్యూస్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కన్నాభిరామ్, నాగరాణి, నాగమణి, రాజ్ కుమార్ నేత, యాదక్క , మమత, ఆవుల శ్రీనివాస్,దేవుడు కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన - బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శీను

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 17:( వార్త మిర్రర్ )

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరానికి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ సందర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా గుజ్జ గ్రామానికి చెందిన బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శీను రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను,పబ్బు వంశీ, సిలివేరు భాస్కర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## దోస్తీ మస్తీ ఫాస్ట్ ఫుడ్ ఆధ్వర్యంలో తార్నాకలో అన్న ప్రసాద వితరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17.... గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాకలోని పలు వినాయక మండపాల వద్ద గణనాధులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా తార్నాక లంబాడి బస్తీలో శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకునికి పూజలు చేసిన,అన్న ప్రసాద దాతలు దోస్తీ మస్తీ ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు శివ, మహేశ్, వెంకటేష్, దేవరాజ్, కార్తీక్ లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోపాల్ నాయక్, లక్ష్మీనారాయణ, మార్టీన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## లక్ష ఎనిమిది వేలకు వేలంపాటలో లడ్డును దక్కించుకున్న సోషల్ వర్కర్ సోమభావన గౌడ్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 17.... సాయి నగర్ కాలనీ కల్కి యువసేన ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద లడ్డు వేలం పాటలో పాల్గొన్న సోషల్ వర్కర్ సోమ భావనగౌడ్ ఒక లక్ష ఎనిమిది వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమ భావన గౌడ్, సోషల్ వర్కర్ మాట్లాడుతూ గణనాథుడి వద్ద లడ్డును తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజించిన ఆ లడ్డును నేను కైవసం చేసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని సోమ భావనగౌడ్ తెలిపారు.



## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ :ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. అనంతరం వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న రాచరికం అంతమై భారత యూనియన్ లో విలీనం కావడంతో తెలంగాణ గడ్డపై ప్రజాస్వామిక ప్రస్థానం ప్రారంభమైందని గుర్తుచేశారు.స్వరాష్ట్రం ఏర్పడిన పదేండ్ల తర్వాత జయ జయహే తెలంగాణ జయకేతనమంటూ అధికారిక గీతంతో తెలంగాణ తల్లిని సమున్నతంగా గౌరవించుకోవడం గర్వకారణమని, ప్రజాస్వామిక స్ఫూర్తిని ప్రజాప్రభుత్వం కొనసాగిస్తుందని తన సందేశంలో ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దోస్తీ మస్తీ ఫాస్ట్ ఫుడ్ ఆధ్వర్యంలో తార్నాకలో అన్న ప్రసాద వితరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17.... గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాకలోని పలు వినాయక మండపాల వద్ద గణనాధులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా తార్నాక లంబాడి బస్తీలో శ్రీ సాయి గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకునికి పూజలు చేసిన,అన్న ప్రసాద దాతలు దోస్తీ మస్తీ ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు శివ, మహేశ్, వెంకటేష్, దేవరాజ్, కార్తీక్ లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోపాల్ నాయక్, లక్ష్మీనారాయణ, మార్టీన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ వేంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించి సుమారుగా 400 భక్తులకు అన్నదానం చేయడం జరిగింది. అనంతరం పట్టణానికి చెందిన గట్టుపల్లి రమేష్ కుమార్ జడ్పిహెచ్ఎస్ కడెం పాఠశాలలో పనిచేస్తూ సెప్టెంబర్ 05 న నిర్మల్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు తీసుకున్న సందర్భంగా శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్యోతిష్య రత్న బిరుదు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి, ఉపాధ్యక్షులు సంకోజి శంకర్, ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్, క్యాషియర్ గట్టిపెల్లి నరేష్ కుమార్, పంతులు గట్టుపల్లి రమేష్ కుమార్, బొమ్మ కంటి , ఇమ్మడి విజయ్ కుమార్, గన్నవరం గంగాధర్, సంఘ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## గణనాథుడి ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 ... తార్నాక డివిజన్ లోని మానికేశ్వరి నగర్ బస్తీలో ఏర్పాటు చేసిన గణనాథుడిని స్థానిక కాంగ్రెస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి టిడిపి నాయకులు గండికోట విజయ్ కుమార్ నాయకులు ఒర్సు శేకర్, రాజేష్, మహేందర్, నర్సింగ్, ఆదేశ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కమ్యూనిస్టుల పోరాటాలతోనే తెలంగాణకు స్వాతంత్ర్యం

### పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 76వ వారోత్సవాల సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జాతీయ జెండాను సిపిఐ జిల్లా సహాయ కామ్రేడ్ పల్లా దేవేందర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది అనంతరం అయన మాట్లాడుతూ....భూమికోసం,భుక్తి కోసం,తెలంగాణ విముక్తి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సాయుధ పోరాటం చేసి నిజాం నియంత పాలన నుంచి, దొరల, భూస్వాముల అరాచకాల నుండి నాటి తెలంగాణను విముక్తి చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ...సామాన్యులే సాయుధులై భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టం... తెలంగాణ సాయుధ పోరాటం.రాచరికం, భూస్వామ్య వ్యవస్థ మతోన్మాదంపై ఏకకాలంలో సాగిన ఉమ్మడి సమరమది.నిజాం నిరంకుశానికి, భూస్వాముల అరాచకానికి రజాకార్ల రాక్షసకాండకు, వ్యతిరేకంగా జరిగిన ఉద్ధృత సాయుధ పోరాటం అది.సామాన్యులే సాయుధులై చేసిన ప్రతి ఘటన ఇది.రైతులు ఎదిరించి.. విద్యార్థులు ఉద్యమించి. మాతృమూర్తులు నడుం బిగించి,అణిచివేతపై పేదవాడు తన కోపాగ్నినే అంకుశంగా ఎక్కుపెట్టిన చిరస్మరణీయ యుద్ధమది,సామాన్యులే ఇంత త్యాగాలు చేసిన అరుదైన ఉద్యమమని చరిత్రకారులు చెబుతారు.అందుకే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భారతదేశ చరిత్రలో అపురూపమైన స్థానం దక్కించుకుంది ..భూమి కోసం... భుక్తి కోసం... విముక్తి కోసం.. సాగిన సాగిన తెలంగాణ సాయుధ పోరాటం అత్యంత విలక్షణమైంది.ఇది నిజాం నిరంకుశ పాలనకు, వెట్టి చాకిరికి, దోపిడికి వ్యతిరేకంగా జరిగిన సమరమే కాదు.. అణిచివేతను సహించలేని ప్రజల సామూహిక తిరుగుబాటు పీడితుల పట్ల సానుభూతితో పిడికిలి బిగించి పోరాడిన ఒక తరం చరిత్ర.బాల్యం నుంచే వేలాది మందిని ఉద్యమం వైపు ఆకర్షితులను చేసిన మహత్తర పోరాటం, మహిళలు సైతం కొంగుముడి కట్టి, బంధుకులు పట్టిన మహోజ్వల ఘట్టం. అనేక నిర్బంధాలు దాడులు, దౌర్జన్యాలు, ఎదురుకొని వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిజాం రాజ్యంలోని రాచరికాన్ని అంతం చేసేవిధంగా పోరాడిన తీరు ప్రపంచంలో ఎందరికో స్ఫూర్తినిచ్చిన ఉద్యమం.నాలుగున్నర వేల కమ్యూనిస్టు అమరుల త్యాగాలతో ఎర్రబారిన తెలంగాణ నేల..నిజాం నిరంకుశ పాలనను కూలదోసింది కమ్యునిస్టులే. పటేల్ సైన్యం కాదు.తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయ్యింది. పటేల్ సైనిక చర్య వల్ల కాదు.10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, 3 వేయిల గ్రామాలను విముక్తి చేసింది కమ్యూనిస్టులే.పటేల్ చీకటి ఒప్పంద ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి.తెలంగాణ సాయుధ పోరాటాన్ని మరియు అమర వీరులను స్మరించుకుందాం...వారి ఆశయ సాధనకు ప్రతిజ్ఞ చేద్దాం.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మరియు అమరుల జీవిత చరిత్రలను.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలుగా చేర్చాలి.హైదరాబాద్లో స్మృతి వనం ఏర్పాటు చేయడంతో పాటు పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలి. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి మతోన్మాద శక్తులను తిప్పికొడదాం. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు,వలమల్ల ఆంజనేయులు,కిన్నెర యాదయ్య,నాగవరం వెంకటేశ్వర్ రావు, నీలా వెంకటయ్య, ఎండి మైనొద్దీన్,మండల కౌన్సిల్ సభ్యులు, పట్టణ శాఖ కార్యదర్శులు పగిల్లా బుచ్చయ్య,కాటం గోవర్ధన్,ఎండి వహాబ్, లింగంపల్లి వెంకటయ్య,జూలూరి జ్యోతిబస్, కందుకూరి, శ్రీను,కొండోజు ఆనంద చారి,అలామోని మల్లయ్య,పుప్పాల గిరిప్రసాద్, ఎండి జాకిర్,జక్కా కృష్ణా రెడ్డి,భూషరాజు మహేష్,గోదాసు కృష్ణయ్య, వలమల్ల బక్కయ్య కదారి చిన్న శ్రీను, పంగ శ్రీను, దోమల వెంకటయ్య ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహ ప్రతిష్ట పై నిరసన తెలిపిన బి ఆర్ఎస్



మిర్యాలగూడ, సెప్టెంబర్ 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ బిఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి మంగళవారం పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం నిర్వహించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ సచివాలయం ఎదుట రాష్ట్ర సాధన, ఉద్యమానికి సంబంధం లేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ తెలంగాణ తల్లి మన ఆత్మగౌరవం. ఆమెకు అవమానం జరుగుతోందని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్లు %డ% వైస్ ఛైర్మన్లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరామ్ నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నాయకులు చౌగాని బిక్షం గౌడ్, సోము సైది రెడ్డి, బాల సత్యనారాయణ, వీర, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, వెలిచేటి రామకృష్ణ, మాజీద్, చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, జేరిపోతుల రాములు గౌడ్, బల్లెం అయోధ్య, కుందూరు శ్యామ్ సుందర్ రెడ్డి, పశ్య శ్రీనివాస్ రెడ్డి, మన్నెం శ్రీనివాస రెడ్డి, అయిల వెంకన్న, సందేశీ ఆంజనేయ రాజు, పునాటి లక్ష్మీనారాయణ, ఎండి. షోయబ్, తీరాందాసు విష్ణు, నల్లగంతుల నాగభూషణం, జక్క నాగేశ్వర రావు, మహిళా నాయకురాళ్ళు పెండ్యాల పద్మ, కోదాటి రమా, స్వర్ణలత, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, పందిరి వేణు, దోనేటి సైదులు, షేక్ మస్తాన్, గౌస్, ఖాజా, సాయన్న, కొండారపు నాగేశ్వర రావు, కొండారపు శ్రీనివాస్, వినోద్, నాగరాజు, చామర్తి వెంకటేశ్వర్లు, చదుర్ల శ్రీనివాస్, చెన్ను రాంరెడ్డి, ఆంజనేయులు, బుల్లెట్ ఆనంద్, సింహాద్రి సుబ్బారావు, గంగుల బిక్షం, సచిన్, ఫయాజ్, దస్రు, సంతోష్ రెడ్డి, తెలుకుంట్ల శేఖర్, యల్లయ్య, నేరెళ్ళ శివ, కనకయ్య, కాశయ్య, కె. సైదులు, లింగ నాయక్, గౌతం పాల్గొన్నారు.

# అరెస్టులు కాదు అభివృద్ధి కావాలి....బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు తుంగ బాలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17 ....తెలంగాణ సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు బదులు రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణా తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయబోతున్న బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర నాయకులు తుంగ బాలును ఓయూ పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా తుంగ బాలు మాట్లాడుతూ అరెస్టులు,జైలు జీవితాలు,దాడులు తెలంగాణకు కొత్తకాదని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే నయవంచన కాంగ్రెస్ కు నాన కష్టాలు పడ్డా స్వరాష్ట్రం సాధించుకున్నాము. పదేళ్లు తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలో ముందుండేలా అభివృద్ధి చేశాము. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమైన మూడో అధికరణ ను ఇచ్చిన అంబేద్కర్ కు ఘన నివాళిగా దేశంలో ఎత్తైన విగ్రహంను ఏర్పాటు చేశాము.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కాంగ్రెస్ పాలనలో మరణించిన తెలంగాణ బిడ్డల స్మరణకై అమరుల జ్యోతిని కూడా ఏర్పాటు చేశాము.అలాగే తెలంగాణ రాష్ట్ర పాలనకు హృదయం వంటి సచివాలయం ను 2023లో అత్యద్భుతమైన రీతిలో నిర్మించాము.అలాగే తెలంగాణ తల్లి విగ్రహం కూడా ఏర్పాటు చేయాలనే లోపే ఎన్నికలు వచ్చాయి.ఆ తల్లికి కేటాయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం యావత్తూ తెలంగాణ ప్రజలను అవమానించడమే.కష్టపడి చీమలు నిర్మించుకున్న పుట్టలో పాములు దూరినట్లు మీ దుర్మార్గ పాలన ఉందని బీ.ఆర్.ఎస్.వి రాష్ట్ర నాయకులు తుంగ బాధపడ్డారు.అయినా కూడా చలి చీమల చేత పాములు అంతమైనవి అని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలి.జ్ఞానం లేని సీఎం,అజ్ఞానపు కాంగ్రెస్ పాలన పై తెలంగాణ ప్రజలకు అవగాహన కల్పించడానికి చివరి క్షణం వరకు పోరాడుతూనే ఉంటామని తుంగ బాలు తెలిపారు.ఇప్పటికైనా కాలం మారినట్లు కాంగ్రెస్ నాయకులు బుద్ధి మారి,కక్ష్య సాధింపులు కాకుండా హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు.



## విశ్వ గురువు నరేంద్ర మోడీకి..జన్మదిన శుభాకాంక్షలు

కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు నరేంద్ర మోడీ 74వ “ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ బూత్ అధ్యక్షుడు యం.శ్రీనివాసులు ముదిరాజ్ మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన ప్రపంచ నాయకుడు నిస్వార్ధ కర్మయోగి ఆధునిక భారతదేశ రూపశిల్పి నరేంద్ర మోడీ పుట్టినరోజు ఈ రోజు ప్రత్యేకమైన ఈ రోజున మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు నిరంతర శక్తిని పొందాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను.మీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారతదేశం శాంతి,శ్రేయస్సు ప్రపంచ కేంద్రంగా ఉద్భవించింది. శాంతియుత ప్రపంచాన్ని నిర్మిం చడంలో మీ నాయకత్వం ద్వారా భారతదేశాన్ని విశ్వ గురువుగా స్థానాన్ని తిరిగి పొందాలి. అందుకు మీరు మార్గనిర్దేశం చేస్తారని విశ్వసిస్తున్నాను అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో యం శ్రీనివాసులు ముదిరాజ్,బందిగయ్య ముదిరరాజ్,పౌడికంటి ఆంజ నేయులు, గొర్ల సుధాకర్,భాష మౌని నరేష్,శ్రీను,పల్లెమోని రామకృష్ణ,పల్లేమోనీ ఆంజ నేయులు, ఎముక వెంకటేష్, ఎండి సాదిక్,పద్మ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

మందమర్రి సెప్టెంబర్ 17: వార్త మిర్రర్ ప్రతినిధి

భారత ప్రధాని ఇంద్ర మోడీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు మార్కెట్ ప్రాంతంలో కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ ప్రధానిగా ఉండాలని,ఆయన ఆయు ఆరోగ్యాలతో ఉండి దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్లాలని వారు కోరారు.అలాగే పట్టణ పూజారులు మోడీని ఆశీర్వదించి ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతూ భారతదేశాన్ని ఒకే చట్టం, ఒకే న్యాయం, ఒకే పరిపాలన విధానంతో భారత దేశాన్ని అందరికీ స్వేచ్ఛ వాయువులు అందించేలా సుపరిపాలన అందించాలని వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జైపూర్ కేతనపల్లి కన్వీనర్లు మల్యాల రాజమల్లు,రోడ్డ మోహన్, పట్టణ వాణిజ్య సెల్ అధ్యక్షుడు బొడ్ల భూపతి, సభ్యత్వ నమోదు కన్వీనర్ కోలేటి శివ, యూత్ అధ్యక్షులు కొక్కిర సతీష్, యువత జిల్లా నాయకులు రంగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు దీవి దీక్షితులు,రామటెంకి దుర్గారాజ్,నాయకులు పెద్దపల్లి రమణాచారి, పారిపెల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.అన్నదానం.. ....మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో బిజెపి నాయకులు అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే చట్టం ఒకే న్యాయం బిజెపితోనే సాధ్యమని మోడీ హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని వారు దీమా వ్యక్తం చేశారు.



## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జీడిపల్లి గ్రామ పంచాయితీలో జాతీయ పతాకం ఆవిష్కరణ

### పది రోజుల పాటు కార్యక్రమం

### .రేషన్ కార్డులు,హెల్త్ కార్డులే ఏ జెండా

కల్వకుర్తి సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ప్రతినిధి:–తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామం పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు జాతీయ పతాకం ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ పది రోజుల పాటు రాష్ట్రమంతటా ప్రజాపాలన కార్యక్రమము నిర్వహిస్తున్నారని సూచించారు. మన గ్రామ పంచాయతీ లోఅర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,హెల్త్ కార్డులు,జారీ చేసేందుకు ఈ ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలన్నారు.ఇక నుంచి రేషన్ కార్డులలు,హెల్త్ కార్డులకు లింకు ఉండదని వేర్వేరు రేషన్ కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజాపాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరగదిండ్ల కృష్ణయ్య,మాజీ ఉపసర్పంచ్ ఖాజా,యం శ్రీనివాసులు ముదిరాజ్, కెంచ ఆంజనేయులు,ఎముక వెంకటేష్,కోల్ల శ్రీశైలం,ఇరుగదిండ్ల శేఖర్,కావలి మల్లేష్, పల్లేమోని శంకర్,కావలి బందిగయ్య, గ్రామ పంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ హై స్కూల్ 35 వేల వాటర్ ఫిల్టర్ ను అందజేసిన గుడిపాటి నవీన్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 17:–( వార్త మిర్రర్)

మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తివీరప్పగూడెం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో మంచినీటి కొరత ఉన్న విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ప్రముఖ పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్ 35వేల విలువ చేసే వాటర్ ఫిల్టర్ పాఠశాలకు అందజేసి పాఠశాలలో నీటి కొరతను తీర్చి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశంసలు అందుకున్నారు ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు దాతలు సహకరించడం అభినందనీయమని దాతల సహకారంతో విద్యార్థులు మంచి భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై.దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, డి.జలరాం, యన్. చంద్రకళ పాల్గొన్నారు.



## హరిత వనాలను సంరక్షించాలి

మందమర్రి సెప్టెంబర్ 17: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని వివిధ గ్రామాలలోని హరితవనాలను సంరక్షించి గ్రామాలను సరిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో రాజేశ్వర్ సూచించారు మంగళవారం మండలంలోని పోన్నారం గ్రామంలోని హరితవనాలను ఆయన పర్యవేక్షించారు. హరితవనాల్లోని మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ రజియా సుల్తానా,టిఏ లు తిరుమల్ ,కుమార్ పంచాయతీ కార్యదర్శి హరీష్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య పాల్గొన్నారు



## ఘనంగా విశ్వకర్మ జయంతి

మందమర్రి సెప్టెంబర్ 17: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని రెండవ జొన్ లో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు.మంగళవారం విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆలయ అర్చకులు భీమోజు కుశకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ముందు గల జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని పుర వీధుల గుండా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాదములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఆకునూరి లక్ష్మి నారాయణ, పూసాల శ్రీనివాస్, కస్తూరి నరసింహాచారి, కట్కోజ్వల వేణు, ముత్తోజు రాజు, నూతి తిరుపతి, సిరికొండ డింగరచారి, వలబోజు రాజవీరు కాగితాల చంద్రమౌళి, వలబొజు బ్రహ్మాచారి, గొల్లపల్లి బ్రహ్మాచారి లు ఉన్నారు

## కాంగ్రెస్ ది ప్రజా పాలన దినోత్సవం కాదు ప్రజా విద్రోహ పాలన దినోత్సవ కార్యక్రమం

### మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ ,

వార్త మిర్రర్ శంషాబాద్ సెప్టెంబర్ 17వ దినాన్ని బిజెపి పార్టీ విమోచన దినోత్సవం గా నేటి అధికార ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనగా దినోత్సవం గా అనేక పేర్లతో సెప్టెంబర్ 17 యొక్క గుర్తింపును తమ స్వార్థపూరితమైన విధానాలకై వాడుకుంటూ అట్టి ఉద్యమ పోరాట ఫలితాన్ని నీరుగారిచే విధంగా చేస్తున్నటువంటి ఈ అధికారిక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంటుందని మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం.వారు మాట్లాడుతూ...ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న ప్రజాపాలనగా భావిస్తు జరుపుకోవాలని అనడం విడ్డూరంగా ఉందన్నారు. సమైక్య తెలంగాణగా హిందువులు ముస్లింలు క్రైస్తవులు సిక్కులు అందరు కలిసికట్టుగా తెలంగాణ రాష్ట్రంలో సమైక్యంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అది కాకుండా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం అంటూ జరుపుకొవడం సరి అయినది కాదన్నా. ప్రజా విద్రోహ దినోత్సవంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. యావత్ భారతదేశ చరిత్రలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా ఏదో ఒక పథకాన్ని ప్రారంభిస్తూ బడుగు బలహీన ప్రజల అభ్యున్నతికై పాటుపడుతూ వారిని ఆదుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని కానీ నేటి ప్రభుత్వ పాలనలో మాటలు తప్ప చేతలు లేవని చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావానికి ఎంతోమంది అమరవీరులు బలైపోయారని



అమరవీరుల త్యాగ ఫలితంగానే నాటి రజాకారుల ఆటలు కట్టించి హైదరాబాదు నగరాన్ని భారతదేశంలో విలీనం చేస్తూ కాపాడుకున్న ఘనత తెలంగాణ అమరవీరులదని కొనియాడారు. రాబోయే రోజుల్లో అధికార కాంగ్రెస్కు వ్యతిరేకమైన పవనాలు తప్ప అనుకూలమైన పవనాలు వీచే అవకాశం లేదని మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాక తప్పదని అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, శంకర్ రెడ్డి, హనుమంతు,రమేష్, నాగేష్,మురళి, రాజు,సత్తయ్య,మహేష్,రఘు, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



## లాలాపేట్ లో జై భవాని... జై శివాజీ గణనాథుడిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 17.... లాలాపేట ప్రధాన రోడ్డులో జై భవాని..... జై శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామ్ లాల్, టీపీసీసీ సెక్రెటరీ సురేష్ లాల్, నాయకులు జగ్గు, విశాల్, రాహుల్, ఉదయభాను, రోషన్ లాల్ నేతి కార్ తో పాటుపలురు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల బదిలీలు రద్దు చేయాలని విద్యార్థుల ధర్నా

మందమర్రి సెప్టెంబర్ 17: వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. పట్టణంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు మంగళవారం తరగతులు బహిష్కరించి ఉపాధ్యాయుల బదిలీలను రద్దు చేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో ఉపాధ్యాయుల బదిలీల మూలంగా తమకు సబ్జెక్ట్ పై పట్టు తప్పుతుందని ఈ విద్యా సంవత్సరం ముగిసే వరకు పాత ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలని ముఖ్యంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డిని ఇక్కడనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి ఉపాధ్యాయుల బదిలీలను రద్దు చేయాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.విద్యార్థుల ఆందోళన సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్సై రాజశేఖర్ పాఠశాలకు చేరుకొని ఉన్నతాధికారులతో మాట్లాడటంతో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.



## బిజేపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

మందమర్రి సెప్టెంబర్ 17: వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.మార్కెట్ ఏరియాలో బిజెపి నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ హెూం మంత్రిగా ఉన్న సందర్భంలో 541 సంస్థానాలను సెప్టెంబర్ 17 రోజున భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని దానిని పురస్కరించుకొని తెలంగాణకు స్వాతంత్రం వచ్చిన రోజు అని అన్నారు.గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా, ప్రజా పాలన పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం సరైంది కాదని వారు విమర్శించారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణలో విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జైపూర్, క్యాతనపల్లి కన్వీనర్లు మల్యాల రాజమల్లు, రొడ్డ మోహన్, పట్టణ వాణిజ్య సెల్ అధ్యక్షులు బొడ్ల భూపతి, బిజెపి పట్టణ సభ్యత్వ నమోదు కన్వీనర్ కోలేటి శివ, యూత్ అధ్యక్షులు కొక్కెర సతీష్,యూత్ జిల్లా నాయకులు రంగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు డి వి దీక్షితులు,రామటెంకి దుర్గ రాజ్, నాయకులు పెద్దపల్లి రమణాచారి లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

మందమర్రి సెప్టెంబర్ 17: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని సంజయ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ సింగిల్ విండో చైర్మన్ ఎస్ ప్రభాకర్ రావు లు జండా ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా జరపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరవట్ల శ్రీనివాస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని మైనార్టీ అధ్యక్షులు ఎండి జమీల్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, కనక%శీ% రాజు, మంద తిరుమల్ రెడ్డి, పిండి ఐలయ్య,సుకూర్, సట్ల సంతోష్,ఆకారం రమేష్, వడ్డూరి సునీల్ కుమార్,చోటే మియా,బుర్ర ఆంజనేయులు, గౌడ్ ,స్వరూప,ఇసాక్,జావిద్, తూముల శ్రీనివాస్,జీవన్ కుమార్,రాజేష్,రవీందర్, సతీష్,ఉదయ్, రాజేష్ ,లు పాల్గొన్నారు



## విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ :::దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి ఆయన అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో దేవాలయాలు అభివృద్ధి చెందాయి అని ఆయన గుర్తు చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టి వి ఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, కొండూరి శ్రీనివాస్,ముత్యాల రవి,శ్రీనివాస చారి, బోడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరమ్,ఆఫ్రోజ్, వాజిద్,బాబా,గుండాల వెంకట్, రామ చారి,తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పోస్టులకు ఆహ్వానం

నేరేడు గోమ్ము సెప్టెంబర్ 17 వార్త మిర్రర్ ::నేరేడు గోమ్ము మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నేనావత్ లాలు మంగళవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో, కళాశాలలో బోధించేందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు కావాలని పేర్కొన్నారు. పిజిటి తెలుగు, టీజీటీ హిందీ, పిజిటి ఇంగ్లీష్, టీజీటీ మ్యాథ్స్, పిజిటి సివిక్స్, టీజీటీ సోషల్ గల సంబంధిత సబ్జెక్టుల గాను విద్యార్హత కలిగిన పీజీ బిఈడి, టెట్ కనీస విద్యా అర్హత కలిగి ఉండాలని వారు తెలిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల నియామకాల కోసం శనివారం లోపు వారి యొక్క దరఖాస్తులను మండల కేంద్రంలోని పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ కోరారు.



## మున్నూరు కాపు సంఘం లడ్డు కైవసం, మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్,

వార్త మిర్రర్ శంషాబాద్ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం శంషాబాద్ మండలం నర్కుడ మున్నూరు కాపు సంఘం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక లడ్డు వేలం పాట పోటాపోటీగా జరిగింది వేలం పాటల లో సతీష్ పాల్గొని లడ్డును రూ. 3,04000/- రూపాయలకు పవిత్రమైన వినాయకుని లడ్డు కైవసం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసి డైరెక్టర్ సతీష్ మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుడి లడ్డు కైవాసం చేసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు.



## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు నన్ను మరవకండి భక్తి శ్రద్ధతో మంచి చదువు చదవాలి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 17:( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రంలో ( కుమ్మరి వీధి) శాలివాహన నారాయణపురం ప్రజలు భక్తి శ్రద్ధలతో లడ్డు వేలంలో పాల్గొన్నారు పెద్ద లడ్డు చిలువేరు వెంకటేష్ పుష్పలత 54116 చిన్న లడ్డు 30116 చిలివేరి రమేష్, ప్రశాంతి మీ అందరి మనసులో ఉన్నాను నా పూజ తప్పకుండా చేయండి మీ అందరూ బాగుండాలి ఇన్ని రోజులు పండ్లు పూలతో పులిహోర ఉండ్రాళ్ళ పాశం భక్తి శ్రద్ధతో పూజ నిర్వహించినందుకు కరుణించి కాపాడు అయ్యా జై గణేష ఊరేగింపు భారీగా తరలివచ్చిన భక్తులకు కుల సంఘం అధ్యక్షులు వినాయక కమిటీ అధ్యక్షు కమిటీ సభ్యులు అందరికీ నారాయణపూర్ గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, శివ చరణ్ రెడ్డి

ఎల్బీనగర్ 17 సెప్టెంబర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను మంగళవారం ముఖ్యమంత్రి నివాసం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ఇటీవల రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీలో నిలిచిన జక్కిడి శివ చరణ్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా టిపిసిసి అధ్యక్షులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఘనంగా సత్కరించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా పోటీ చేసిన శివ చరణ్ రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం మరింత పటిష్టంగా పని చేయాలని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎప్పుడైనా గుర్తిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు.



## పలాజ్ కర్ర గణపతిని సందర్శించిన మహిళ మండలి, యువజన సంఘ సభ్యులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి, సెప్టెంబర్ 17.మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ జిల్లాలో గల పాలజ్ కర్ర గణపతిని కిష్టంపేట గ్రామానికి చెందిన మహిళ మండలి, యువజన సంఘ సభ్యులు దర్శనం చేసుకున్నారు. అలాగే మాటేగావ్ గ్రామంలో గల కొరడీ గణపతి, ఔదాపూర్ గ్రామం లోని మోక్ష కర్ర గణపతి,కదిలే పాప హరేశ్వర దేవాలయాలను, కల్లూరు సాయిబాబా మందిరం, కాల్వ నరసింహ స్వామి మందిరలను కూడా సందర్శించుకోడం జరిగింది. ఈ యాత్రలో మహిళ మండలి, యువజన సంఘ సభ్యులు తిరుమల గంగారెడ్డి, తోట భూమయ్య, తోట లక్ష్మి, తిరుమల శంకర్, ఆడెపు కవిత, ముల్క లక్ష్మి, బీమానాతి పద్మ, ఎనగందుల సురేష్, కొల్లూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

మందమర్రి సెప్టెంబర్ 17: వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు .తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత సెప్టెంబర్ 17 కు కొత్త ప్రాధాన్యత ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వేడుకలను నిర్వహినాయని అన్నారు.నిజాం సంస్థానం భారత యూనియన్ లో కలిసినందున విలీన దినోత్సవాన్ని నిరంకుశ పాలన నుంచి ప్రజలకు విముక్తి లభించినందున విమోచన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తుందని అన్నారు.. తెలంగాణ బానిస సంకెళ్లు తెరిచిన చారిత్రక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైందనే చరిత్ర తెలంగాణకు ఉందని ఆయన గుర్తు చేశారు. ఇది తెలంగాణ ప్రజల విజయం, ఇందులో రాజకీయాలకు తావులేదని ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మ గౌరవం కోసం, రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు, ఒక ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు ఇది నాటి సాయుధ పోరాటంలో ఇందులో అనేకప్రాణ త్యాగాలు చేశారని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏం. సుమతి, అసిస్టెంట్ ఇంజనీర్ ఏ. అచ్యుత్, సానిటరి ఇన్స్పెక్టర్ వి. శ్యామసుందర్, సీనియర్ అసిస్టెంట్లు డి. లక్ష్మీ రాజ్యం బి. శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎంఎ. సమీర్, జూనియర్ అసిస్టెంట్లు షేక్ జహీర్, విమల రాణి, నాగుల రాజ్ కుమార్, ఈ. వసంత్, బి. ప్రదీప్, పుణం చందర్ వార్డు ఆఫీసర్లు బిక్షపతి, రాజన్న, దుర్గాప్రసాద్, దుర్గం శ్రీనివాస్, స్వప్న, అంజలి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ, సిస్టం మేనేజర్ ఏ. శిరీష్, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టమ్ అసిస్టెంట్ వి. ప్రభాకర్ రెడ్డి, ఎమ్.ఐ.ఎస్. ఆపరేటర్ ఈ. కుమార్, మెప్మా ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, మెప్మా 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాయికల్ మండలం లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 17

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మంగళవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాయికల్ మండలం లోని అన్ని గ్రామాలలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేసి ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కిష్టంపేట గ్రామ పంచాయతీ ఆవరణలో కార్యదర్శి వేణుగోపాల్ మరియు ప్రాథమికొన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు నందు ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణా ప్రాంత విమోచన భారతదేశంలో విలీనం సంఘటనలను విద్యార్థులకు వివరించారు.మండలం లోని మహితపూర్ హైస్కూల్ లో, ఇటిక్యాల గ్రామ పంచాయతీ, వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాల, వీరపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, ప్రాథమిక పాఠశాల ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు, అధికారులు, ఆశకార్యాకార్తలు, అంగన్వాడిలు, నాయకులు, ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## క్రెడిట్ కార్డులకు సూపర్ ప్రత్యామ్నాయం.. దీనితో డబ్బుల్లేకుండా షాపింగ్ చేయొచ్చు

పేదరికం, తక్కువ ఆదాయం తదితర అంశాలు దీనికి కారణమవుతాయి. ఇలాంటి వారందరి కోసం బైనౌ పేమెంట్ లేటర్ (బీఎన్‌పీఎల్) అనే ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది. వివిధ యాప్, బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఈ సదుపాయం కల్పిస్తున్నాయి. దీని ద్వారా ప్రజలు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు. డబ్బులను తర్వాత కట్టవచ్చు.ప్రతి ఒక్కరికీ తమ జీవన ప్రయాణంలో వివిధ రకాల వస్తువులు అవసరమవుతాయి. వాటిని కొనుగోలు చేసే అవకాశం అందరికీ లేకపోవచ్చు. సామాన్య, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో తమ అవసరాలను వాయిదా వేసుకుంటారు. పేదరికం, తక్కువ ఆదాయం తదితర అంశాలు దీనికి కారణమవుతాయి. ఇలాంటి వారందరి కోసం బైనౌ పేమెంట్ లేటర్ (బీఎన్‌పీఎల్) అనే ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది. వివిధ యాప్, బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ఈ సదుపాయం కల్పిస్తున్నాయి. దీని ద్వారా ప్రజలు తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చు. డబ్బులను తర్వాత కట్టవచ్చు. ఈ పేమెంట్ విధానం చాలా సులభంగా ఉంటుంది. దీని ఈఎంఐలకు ఎలాంటి అదనపు చార్జీలు ఉండవు, ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డులు, లోన్లకు ప్రత్యామ్నాయంగా బీఎన్ పీఎల్ విధానం బాగా పాపులర్ అయ్యింది. అంటే డబ్బులు లేకపోయినా షాపింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల కలిగే లాభ, నష్టాలు ఇలా ఉన్నాయి. అనుకూల అంశాలు..కొనుగోలు శక్తి పెరుగుదల.. బీఎన్ పీఎల్ విధానంలో ఖాతాదారులు తక్షణమే ఉత్పత్తులు, సేవలను కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుంది. వాటికి డబ్బులను కాలక్రమీణా చెల్లిస్తారు. దీని వల్ల కొనుగోలు శక్తి పెరిగి, మార్కెట్ పుంజుకుంటుంది. తక్కువ ఆదాయం ఉన్నవారు కూడా తమ అవసరాలకు అనుగుణంగా వస్తువులను కొనుగోలు చేసుకుంటారు. వారి అవసరాలు తీరడంతో పాటు మార్కెట్ లో అమ్మకాలు పెరుగుతాయి.సౌలభ్యం.. బీఎన్ పీఎల్ విధానానికి దరఖాస్తు ప్రక్రియ సులువుగా ఉంటుంది. కనీస డాక్యుమెంటేషన్ సరిపోతుంది. తక్షణమే ఆమోదం లభిస్తుంది. అవసరమైనప్పుడు క్రెడిట్ పొందడం సులభం అవుతుంది.వడ్డీ.. బీఎన్ పీఎల్ సేవలు ఖాతాదారులకు చాలా అనుకూలంగా ఉంటాయి. సకాలంలో చెల్లింపులు చేసిన వారికి వడ్డీ రహిత కొనుగోళ్లు అందిస్తాయి. సాంప్రదాయ క్రెడిట్ కార్డులతో పోల్చితే ఈ విధానం చాలా ఉపయోగంగా ఉంటుంది. ఫ్లెక్సిబుల్ రీపేమెంట్ ఆప్షన్లు.. వీటిలో సౌకర్యవంతమైన రీపేమెంట్ ప్లాన్లు ఉంటాయి. వినియోగదారులు తమ ఆర్థిక పరిస్థితికి బాగా సరిపోయే నిబంధనలను ఎంచుకోవడానికి వీలుంటుంది. మెరుగైన ఆర్థిక నిర్వహణ.. వస్తువులను కొనుగోలు చేసినప్పుడు ఏక మొత్తంలో కాకుండా కాలక్రమీణా డబ్బులు చెల్లించే అవకాశం ఉండడంతో ఆర్థిక ప్రణాళికకు ఇబ్బంది ఉండదు.ప్రతికూలతలు..ఖర్చు పెరిగే అవకాశం.. బీఎన్ పీఎల్ విధానం ఉండడం వల్ల అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేసే ప్రమాదం ఉంది. దీనివల్ల ఖర్చులు పెరిగిపోతాయి. అది మీ ఆర్థిక ప్రణాళికను దెబ్బతీస్తుంది. ఈ విధానంలో అవసరమైన మేరకే కొనుగోళ్లు జరుపుకోవాలి. జరిమానాలు.. వాయిదాలను సకాలంలో చెల్లించకపోతే ఆలస్య రుసుములు, భారీ ఫీజులు పడే అవకాశం ఉంది. క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం.. బీఎన్ పీఎల్ ను తరచూ ఉపయోగించడం, లేదా తప్పుగా నిర్వహించడం వల్ల క్రెడిట్ స్కోర్ పై ప్రతికూల ప్రభావం పడుతుంది. చెల్లింపులు తప్పిపోయినా, ఆలస్యమైనా ఇబ్బందులు కలుగుతాయి.



## బాబోయ్.. ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన సాలీడు.. కుడితే అరగంటలోనే చావు ఖాయం



ఈ సాలెపురుగు కుట్టినప్పుడు దీని విషం శరీరంలోకి చేరి నిమిషాల్లోనే నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. తక్షణ చికిత్స అందించ కుంటే, అరగంటలోనే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఈ సాలెపురుగు కాటు వల్ల మనుషులకు ప్రాణాపాయం ఉంటుంది. కానీ,సాలె పురుగు విషపూరితమైనది అంటే నమ్మగలరా..? కానీ, ఇది నిజమేనండోయ్.. అలాంటిది అత్యంత విషపూరి తమైన సాలెపురుగును గుర్తించారు పరిశోధకులు. ఈ విషపూరిత సాలీడు కుడితే. .అరగంటలోనే చావు ఖాయం అంటున్నారు శాస్త్రవేత్తలు. 'సిడ్నీ ఫన్నెల్ వెబ్ స్పైడర్' ప్రపంచంలోని సాలెపురుగుల్లోకెల్లా ఇది అత్యంత ప్రమాదకరమైనదిగా వెల్లడించారు.. ఇది కుట్టినప్పుడు శరీరంలోకి చేరే విషపదార్థాలు నిమిషాల్లోనే నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయని చెప్పారు. తక్షణ చికిత్స అందించకుంటే, అరగంటలోనే ప్రాణాలు పోయే పరిస్థితి తలెత్తుతుంది. ప్రపంచంలోనే సాలెపురుగుల్లోకెల్లా అత్యంత ప్రమాదకరమైనది 'సిడ్నీ ఫన్నెల్ వెబ్ స్పైడర్'. ఈ సాలెపురుగు ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరానికి 100 కి.మీ వ్యాసార్థం పరిధిలోని అడవుల్లో ఎక్కువగా కనిపిస్తుందని చెప్పారు. ఈ సాలెపురుగు కుట్టినప్పుడు దీని విషం శరీరంలోకి చేరి నిమిషాల్లోనే నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. తక్షణ చికిత్స అందించకుంటే, అరగంటలోనే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. ఈ సాలెపురుగు కాటు వల్ల మనుషులకు ప్రాణాపాయం ఉంటుంది. కానీ, కుక్కలు, పిల్లులు వంటి పెంపుడు జంతువులకు ఎలాంటి ప్రమాదం ఉండదు.




## ఒకటి కన్నా ఎక్కువ పాన్‌కార్డులుండడం నేరమా? నిబంధనలు ఏమి చెబుతున్నాయంటే

పాన్ కార్డుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ కచ్చితమైన నియమాలను నిర్దేశించింది. వాటి ప్రకారం.. దేశంలో ఒక వ్యక్తి ఒక్క పాన్ కార్డు మాత్రమే కలిగి ఉండాలి. అంతకు మించి ఉండడం నేరం. నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్క కార్డు మాత్రమే జారీ చేస్తారు. దాన్నివేరొకరికి బదిలీ చేయరు. దేశంలోని పౌరులందరికీ ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో పాన్ కార్డు కూడా అంతే అవసరం. ఆధార్ కార్డు మనకు దేశ పౌరుడిగా గుర్తింపునిస్తుంది. పాన్ కార్డు మన ఆర్థిక లావాదేవీలకు ఉపయోగపడుతుంది. ఆర్థిక కార్యకలాపాలన్నీ చట్టానికి లోబడి జరిగేలా పర్యవేక్షిస్తుంది. కాబట్టి దేశంలోని ప్రతి ఒక్కరికీ పాన్ కార్డు అనేది ముఖ్యమైన పత్రం అని చెప్పవచ్చు. అయితే ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులుంటే ఏమి జరుగుతుంది. అలా కలిగి ఉండడం చట్ట విరుద్ధమా, వారికి ప్రభుత్వం ఎంత జరిమానా విధిస్తుందో తెలుసుకుందాం.అ పాన్ కార్డు అంటే.. పర్మినెంట్ అక్కౌంట్ నంబర్ (పీఏఎన్) కార్డును ఆదాయపు పన్ను శాఖ జారీ చేస్తుంది. ఆ శాఖ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఒక్క పాన్ కార్డు మాత్రమే కలిగి ఉండాలి. అంతకు మించి ఎక్కువ ఉండడం చట్ట విరుద్ధం. వ్యక్తులు, వ్యాపారాలు, ఇతర సంస్థలకు పాన్ కార్డును ఆదాయపు పన్ను శాఖ జారీ చేస్తుంది. దీనిలో ప్రత్యేకమైన పది అంకెలు ఉంటాయి. ఇది ఆ వ్యక్తికి ఆర్థిక లావాదేవీల కోసం అందించే గుర్తింపు పత్రం. బ్యాంక్ ఖాతాలను తెరవడానికి, రుణాలకు దరఖాస్తు చేసుకోవడానికి, ఆదాయపు పన్ను రిటర్న్‌లు దాఖలు చేసే సమయంలోనూ, వివిధ పెట్టుబడులు పెట్టడానికి పాన్ కార్డు చాలా అవసరం. సూటిగా చెప్పాలంటే మీరు చేసే ప్రతి ఆర్థిక కార్యకలాపాలనికి పాన్ కార్డు ఉండాల్సిందే. తప్పనిసరిగా అవసరం..పాన్ కార్డులో వ్యక్తి పేరు, అతడి ఫొటో, పుట్టిన తేదీ, పాన్ నంబర్ ఉంటుంది. ఆ నంబర్ అనేది ప్రతి ఒక్కరికీ వేర్వేరుగా కేటాయిస్తారు. ఆర్థిక లావాదేవీలకు రిఫరెన్స్ నంబర్‌గా ఉపయోగ పడుతుంది. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లించే వారందరికీ చాలా అవసరం. అలాగే రియల్ ఎస్టేట్, మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టేటప్పుడు తప్పనిసరిగా అవసరమవుతుంది.రెండు కార్డులుంటే..పాన్ కార్డుకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ కచ్చితమైన నియమాలను నిర్దేశించింది. వాటి ప్రకారం.. దేశంలో ఒక వ్యక్తి ఒక్క పాన్ కార్డు మాత్రమే కలిగి ఉండాలి. అంతకు మించి ఉండడం నేరం. నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్క కార్డు మాత్రమే జారీ చేస్తారు. దాన్నివేరొకరికి బదిలీ చేయరు. ఒకటి కంటే ఎక్కువ కార్డులున్న వ్యక్తికి జరిమానా విధిస్తారు. అలా ఉండడం ఆదాయపు పన్ను చట్టాన్ని ఉల్లంఘించినట్టు అవుతుంది. అలాగే ఆదాయపు పన్ను రికార్డులను కూడా గందరగోళానికి గురి చేస్తుంది. వ్యక్తికి సంబంధించి పన్ను చెల్లింపులు, ఫైలింగ్‌లను ట్రాక్ చేయడానికి ఆటంకం కలిగిస్తుంది. ఒకటి కన్నా ఎక్కువ పాన్ కార్డులున్నట్టు నిర్ధారణ అ?యితే ఆ వ్యక్తికి రూ. పదివేలు జరిమానా విధించే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 272బీ కింద ఈ చర్యలను తీసుకుంటారు. ప్రతి ఒక్కరూ కేవలం ఒక్క పాన్ కార్డు మాత్రమే కలిగి ఉండాలి. ఒక వేళ అనుకోకుండా, ఇతరత్రా పొందిన అదనపు పాన్ కార్డులను సరెండర్ చేసేయాలి.